3వ శ్లోకం :- జీవితానికి అన్వయత (2nd & 3rd).

08:00 "క్లైబ్యం మాస్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే
09:00 క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప॥ 3 ॥

10:00 → ఓ కుంతీ పుత్రా! పిరికి తనమును పొందకుము. నీయందు ఈ పౌరుషము లేమి తగదు. శత్రువులను తపింపచేసే ఓ అర్జునా!
11:00 హృదయము నందలి నీచమైన బలహీనతను విడిచిపెట్టి లేచి నిలబడు

12:00 → ఇప్పుడు పురుషుడు గానీ స్త్రీ గానీ ఒక పెద్ద సమస్య ఎదురయినప్పుడు, ఒక్కొక్కప్పుడు నిస్సహాయ స్థితిని పొంది, నిస్పృహను నిరాశను పొంది, కుప్పకూలిపోయేటటు
Lunch వంటి పరిస్థితి. కలుగుతూ ఉంటుంది. ఆ అనుభవం కలగటంలో తప్పేమి లేదు. కలుగుతుంది అలాగ, కానీ మనిషి ఆ విషాద స్థితి లోనే కూలిపోయి అలాగ
13:00 విషాదం లోనే ఉండిపోకూడదు. తనను తాను కూడదీసుకోవాలి మళ్లీ. కూడదీసుకున్నాడు అంటారు. అంటే మనస్సు, ఇంద్రియములు, దేహము అన్నీ
14:00 కూడా, ఒక Integrated purpose గా పని చేయాల్సి ఉంటుంది. యోగము అంటే అది, అన్నీ కలిసి పని చేయాలి ఒక లక్ష్యం కోసం.
15:00 ఆ స్థితి పోయి, మనస్సు కృంగిపోతుంది. ఇంద్రియాలు పని చేయటం మానేస్తాయి. శరీరం విరక్తమైన శక్తిం లేకుండా పోయి Dipression లో ఓ మూలకూర్చొని
16:00 ఉంటారు. Eg:- ఒక అమ్మగారు - Dipression - అన్నారు. first dippression case in India for me - వారిని చూడటానికి వెళితే - she was sitting in a crowc
17:00 position. సీతమ్మ - రావణుడు వచ్చినప్పుడు.
→ ఆ రకంగా మనిషి శోకమునకు అలాగ బలి అయిపోవటం అన్నది చాలా తప్పు అది
18:00 పురుషుడు గానీ, స్త్రీ గానీ. శ్రీకృష్ణుడు అంటున్నారు

Eve. "క్లైబ్యం మాస్మ గమః పార్థ" - హే పార్థ - క్లైబ్యమును, క్లీబత్వమును పొందకుము. క్లీబత్వము అంటే నపుంసకత్వం! అంటే పురుషుడు గానీ స్త్రీ గానీ తమ కర్తవ్యాన్ని తాము అర్థం చేసుకొని, ధైర్యం తో ఉత్సాహంగా ముందుకు అడుగు వేయాలి గానీ, తమ యొక్క వ్యక్తిత్వాన్ని కోల్పోరాదు. అని అభిప్రాయం.

→ అక్కడ నపుంసకత్వము అంటే, అభిప్రాయము హృదయ దౌర్బల్యము. దానికి శ్రీకృష్ణుడే Definition ఇచ్చినాడు. నపుంసకత్వం అంటే ఏమిటి? హృదయంలో విరక్తమైన ఉత్సాహము, మనోబలము లేకుండటం ఆవిధంగా Diprusion లోకి వెళ్ళిపోవటం

Priority
Assignment

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

10 October
Thursday

Day (283-082) 2019

National Post Day; World Mental Health Day

Wk. 41 అన్నది, అది పరమేశ్వరుడు ఇచ్చిన శక్తిని మనం దుర్వినియోగం చేయటం. సద్వినియోగం చేసుకోలేకపోవటం. చాలా తప్పిది. అలాంటి పని ఎప్పుడూ చేయకూడదు. ఇక్కడ ఈ క్లైబ్యం అనే పదం ఒక పద్ధతిలో వాడిన పదం.

→ భారతంలో రామాయణ ఛాయలు చాలా కనపడతాయి. నిజానికి శ్రీరాముడు విశ్వామిత్రుని వెంట అడవికి వెళుతుంటాడు. వెళుతున్నప్పుడు తాటక వస్తుంది తాటకని సంహరించటానికి శ్రీరాముడు తడబడతాడు. for two reason
1) మొట్టమొదటిది స్త్రీ మీద బాణం వేయటం అనే ఒక కల. అది తొందరలోనే పోతుంది ఎందుకంటే తాటక ఒక సామాన్య స్త్రీ లాగా ఉండదు పెద్ద భయంకరమైన ఆకారాన్ని ధరించి, ఒక్క క్షణం గనక రాముడు ఆదమరిచి ఉన్నట్లయితే రాముణ్ణి రెండు ముక్కలు చేసేంత level లో ఉంటుంది తాటక వచ్చి Attack చేస్తున్నట్టుంటుంది. అప్పుడు విశ్వామిత్రుడు, హెచ్చరిస్తాడు. హుం. అని హుంకారం చేసి - విశ్వామిత్రుని యొక్క తపోబలం చేత, ఆయన చేసిన హుంకారం చేత అది ముందుకు సాగలేక ఆగిపోతుంది. అప్పుడు విశ్వామిత్రుడు రామునితో చెబుతాడు. తాటకని నీవు సంహరించే మాట అయితే నువ్వెందుకయా నాతో పాటు, ఈ క్లైబ్యం ఏమిటి నీలో, నువ్వు క్షత్రియ వీరునివి అయి ఉండి. ధనుర్విద్య నేర్చుకున్నావు కదా అది కూడా నేర్పలేదా నీకు నేను. ఈ దైన్యమైన క్లైబ్యము, ఈ నపుంసకత్వము నీకు తగదు సుమా. అని విశ్వామిత్రుడు రామునితో అంటాడు. సరిగ్గ అదే మాటని శ్రీకృష్ణుడు అర్జునునితో ప్రయోగిస్తున్నాడు

→ సం. ఆ క్లైబ్య శబ్దానికి అర్థం అది - క్లైబ్యం అంటే నిర్వీర్యత. తనకున్న పరాక్రమ ఉత్సాహాన్ని అంతా కోల్పోయి, చతికిల మొద్దులా తయారవటం. దానిపేరే క్లైబ్యం. ఇది పురుషుడుకి తగదు, స్త్రీలకి తగదు. క్లైబ్యాన్ని పొందకూడదు. స్త్రీ తన స్థాయిలో తాను ఉండాలి అలాగే పురుషుడు- కాబట్టి కోపము ఎవరికైనా సమ్మాను కోసం వచ్చినప్పుడు ఆవరిస్తున్న క్లైబ్యాన్ని, నిర్వీర్యతని ఎవళ్ళు కూడా పొందటానికి వీలు లేదు. సం హే అర్జునా ఆ విధంగా నీవు ఈ క్లైబ్యాన్ని పొందవద్దు. పిరికి తనము, చేతగాని తనము, అది తగదు సుమా.

→ నైతత్ త్వయుపపద్యతే - ఈ క్లైబ్యం నీలో ఉంది. నీలో ఉన్నటువంటి ఈ క్లైబ్యం నీకు శోభని ఇచ్చేది కాదు. నీకు తగి ఉండలేదు.

→ నిజానికి అర్జునుడికి, క్లైబ్యానికి ఓ సంబంధం ఒకటి ఉంది

Assignment కథ - అర్జునుడు - ఇంద్రుడు Priority నివాత కవచులు అనే రాక్షసులు సంహరించటానికి సాయం. - అటు నందన సభ - ఊర్వశి - శాపం.

OCTOBER

M	T	W	T	F	S
•	1	2	3	4	5
7	8	9	10	11	12
14	15	16	17	18	19

విశయము

8:00 → ఈ కథలని బట్టి నాకొక సంబంధం అర్థం అవుతుంది. అదేమిటంటే మనకి ఏదైనా కష్టం వచ్చినప్పుడు ఆ కష్టం తాత్కాలికంగా చాలా దుఃఖ రూపంగా 9:00 కనిపిస్తుంది. మనం ఒక్క పసరు ఓపిక పట్టి, ఆ దుఃఖాన్ని కొంత సహన శక్తితో స్వీకరించి, ఈశ్వరుని అనుగ్రహము ఇది కూడా అని ప్రసాద బుద్ధితో 10:00 స్వీకరిస్తే, ఆ కష్టంలో మనకి ఒక అద్భుతమైన అవకాశము, మనకి భవిష్యత్తి బంగారు బాట అనేది ఆ కష్టంలోంచి పుట్టుకొస్తుంది

11:00 → Silver lining in a dark cloude అని అంటుంటారు. ప్రతి కష్టంలోనూ ప్రతి ఆపదలోనూ భావి ఉన్నతికి కావలసిన ఒక అవకాశము, దాంట్లో దాగి 12:00 ఉంటుంది. కాని మనం ఆ కష్టాన్ని సహనంతో స్వీకరించి ఆ ప్రసాద బుద్ధితోటి దాన్ని స్వీకరించి ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే మనకి దానిలో దాగి ఉన్నటువంటి ఆ Lunch opportunity మనకి దొరుకుతుంది. లేకపోతే మనం ఆ కష్టం వచ్చినప్పుడు కృంగిపోయామనుకోండి, opportunity పోతుంది మనకి. కాబట్టి ఒక Adverse 13:00 situation ని కూడా మనకి అనుకూలంగా మలుచుకోవటం అనేది ధీర పురుషుల యొక్క లక్షణం అది. అర్జునుడు అటువంటి ధీరపురుషుడు కనుకనే, 14:00 ఈ ఊర్వశి యొక్క శాపం ఆయనకి పెద్ద వరంగా పరిణమించింది. విరాట నగరంలో ఒక సంవత్సర కాలం ఆయన ఈ నర్తన నేర్పుటువంటి బృహన్నల రూపంగా ఉంటాడు.

15:00 → శాపమే వరమైంది. ఈ సంవత్సరం అయిన తరువాత విరాట మహారాజు అర్జునుడని తెలిసి మహానందపడి తన కుమార్తెనో అర్జునుడికి ఇచ్చి వివాహం చేద్దామని సంబంధం 16:00 చెప్తాడు. అప్పుడు అర్జునుడు మంచి Principled guy. He married quite a few places but there is a principle. Principle కి నిలబడి ఉంటాడు కదా 17:00 ఆ లక్షణం కద, No నువ్వు నా దగ్గర చదువుకొన్న శిష్యురాలి స్థానంలో ఉన్నావు కనుక నేను నిన్ను వివాహం ఆడను. చివరగా - అభిమన్యునికి ఇచ్చి వివాహం చేస్తారు.

18:00 → ఈ విధంగా అర్జునుడు ఒక సంవత్సర కాలం క్లీబుడు గా ఉన్నాడు, అది ఎక్కడితో అయిపోయిందనుకున్నాను, అవలేదు, ఇంకా కొనసాగిస్తున్నావేమిటో ఏ Eve. ఇది తగదు సుమా పార్థా అని అంటున్నాడు శ్రీకృష్ణుడు - నైతత్త్వయ్యుపపద్యతే

→ ఇంకా ఆ పాత అలవాటు కొంత ఉంటుంది చూడండి. ఇంగువ కట్టిన వస్త్రం లాగ, ఒక సంవత్సర కాలం Dance చేయటం. అంతేకాక (బృహన్నలకి వేషం వేసినప్పుడే నాట్య మొహానికి powder Cream అవి రాసుకుంటే పెద్దలు అంగీకరించరు. ఎందుకంటే అది విద్యార్థి లక్షణం కాదు బృహన్నల లక్షణం. అలా చేస్తే మనిషిలో ఆ గాఢత కొంత దెబ్బతింటుంది అద్దం ముందు నిలబడి ఇలా ఇలా Dance మొదలుపెట్టారనుకోండి ఒక Young man, వారి జీవితంలో పైకి రావటం కష్టం అవుతుంది

Priority ◀ Assignment ◀

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

ఎందుకంటే that kind of loose thinking & loose attitude అలవాటు అయిపోతుంది అది చాలా తప్పు అది. చూస్తే చిన్న విషయం కింద అది పిస్తుంది గానీ దాని వెనక మనిషి యొక్క character ని నిర్మాణం చేసే పరిస్థితులు ఉంటాయి. అప్పుడున్న శ్రీకృష్ణుడు ఒక రకంగా చెప్పిపోతున్నాడు. ఇంక ఆ దైన్యం నీవి పొరపాటేనా, ఇలా కనిపిస్తున్నావా, ఇప్పుడైనా పట్టుకొచ్చావా దాన్ని అది - తగదు నీకు.

→ హృదయం దౌర్బల్యం - క్షుద్రం - చూపించే శోకము. శోకం వచ్చేస్తే అది ఒక నాచురల్ ఒకటి ఉంది పురుషుడు గానీ, స్త్రీ గానీ శోకానికి లొంగిపోతే దైన్యము, బేలగా తనము నిస్సహాయత మనిషిలో కనిపిస్తుంది అది ఉండరాదు. that should not happen

→ తరువాత హృదయం దౌర్బల్యం, శోకం అప్పుడు It is a weakness of mind. శోకాన్ని ఎదిరిస్తే అది strength of mind అవుతుంది గానీ శోకానికి లొంగిపోతే అది బేలగా తనము. Mind యొక్క weakness. మన Mind లో there are a few weaknesses. For eg. ఎవరైనా ఒక కోరిక కోరుకున్నాం ఆ కోరిక తీరకపోతే మనస్సులో దుఃఖాన్ని పొందుతాము అదే weakness. తరువాత psychological dependence అది మనము ఎవరిమీద ఇంకొకరిమీద ఆధారపడి ఉంటాం psychological గా. ఆ మనిషి మనకి తోడు ఉన్నాడు అనే feeling ఉన్నప్పుడు we feel comfortable. That person may not respond to your dependence you know? General గా response ఇవ్వరు. మీరు ఎవర్లతోనైనా ఒక్కమీద psychological dependence మీరు కలిగి ఉన్నట్లయితే అవతలి మనిషి

knowingly or unknowingly he will not oblige you. You want his moral support, psychological support. అప్పుడప్పుడు phone చేసి మాట్లాడాలని, ఈ అప్పుడప్పుడు కలవాలని అలాంటి dependence ఉంటుంది వారు oblige చేయరు. The other person may not oblige male/female. ఎందుకు oblige చేయరంటే They have their own problems.. వాళ్ళకుంటే values, వాళ్ళకుంటే Agenda వాళ్ళకి ఉంటుంది. ఆ Agenda లో మనల్ని oblige చేయటం కష్టంగా ఉంటుంది. తరువాత వాళ్ళు

they will have psychological dependence elsewhere. They will not have dependence upon us, so మీరు చాలా ఇబ్బంది పడతారు ఉదా: నాకు ఇష్టం రావట్లేదు, నాకు phone చేయట్లేదు. నేను వాడి ఇంటికి వెళ్తే

- World Standards Day visit చేసి వచ్చాను, వాడు మళ్ళీ నన్ను visit చేయలేదు Wk 42

08:00 ఇవన్నీ psychological dependenceలో భాగం ఇవన్నీ, ఇవి చాలా problamatic
things these are all. మనం ఏం చేస్తామంటే వీటన్నింటినీ we take them
09:00 for granted. ఇవన్నీ part of life గా తీసుకుంటాం. Suffering is not
necessasaryly the part of life. You can overcome all these
10:00 problems. ఈ హృదయ దౌర్బల్యము - Weakness of mind, ఏమిటంటే ఏదైనా
ఆపద వస్తే, దానిని ధైర్యంగా ఎదిరించటం strength అవుతుంది గాని,
11:00 ఆపద వస్తే, కృంగిపోవటం, నిస్సహాయంగా అయిపోవటం, దైన్యాన్ని పొందటం
అలాగే psychological గా depend అయిపోవటం ఉండటం. ఇటువంటి హృదయ
12:00 దౌర్బల్యం ఎవరికీ తగదు. చాలా నీచమైనది అది. క్షుద్రం. అది మనిషి యొక్క
ఉన్నతిని సర్వత్రా పాడు చేసి పెడుతుంది. మనిషిలో చాలా potential ఉంటుంది
Lunch In fact మనిషి He is potentially divinity itself దైవము యొక్క పూర్ణ
శక్తి మనిషిలో ఉంది. అంతటి potential ఉంది, కాని అంత potential
13:00 సామాన్యుడు Normal జీవితానికి సంబంధించి కొంత potential తోటే జీవిస్తూ
ఉంటాడు. కొంత సామర్థ్యం తోటే. ఆ సామర్థ్యాన్ని కూడా సర్వత్రా నాశనం
14:00 చేస్తుంది ఈ Weakness of mind ఎప్పుడూ కూడా mental గా weak
గా ఉండకూడదు. చాలా strong గా ఉండాలి. చాలా మంది Highly Emotionalగా
15:00 ఉంటారు, Emotional అనటం కంటే sentimental గా ఉంటారు. Highly
sentimental ఆనందం వచ్చినా పట్టలేరు దుఃఖం వచ్చినా పట్టలేరు
16:00 ఉద్వేగంగా ఉంటారు. Eg:- భజన్స్ శ్రీరామ జయరామ. జయ జయ రామ. అని
చేస్తున్నప్పుడు ఈ లోపల అక్కడ ఒక అమ్మగారో, అయ్యగారో ఉంటారు. ఆయన
17:00 బాగా Exite అయిపోతారు, Exite అయిపోయి నాకు హనుమంతుడు పూనాడు
అని గంతులు వేస్తారు. అసలు కూడా psychological weakness it is
18:00 హృదయ దౌర్బల్యం. హనుమంతుడు పూనటం లేదు ఏమీ లేదు. that is all
non sence. హనుమంతుడు ఎందుకు పూనుతాడు. పనేమీ లేదనుకుంటే హనుమం-
Eve. తునికి? హనుమంతుడు He knows better than that. హనుమంతుడు
పూనుతాడు, వేంకటేశ్వర స్వామి పూనుతాడు ఇవంతా కూడా హృదయ దౌర్బల్యం
It is అటువంటి హృదయ దౌర్బల్యానికి మనం ఆకర్షణమైన రంగు పులుముటం
అన్నది It - అది మనిషి యొక్క అంతర వికాసానికి అది గొడ్డలిపెట్టు వంటిది
చాలా తప్పుడు. ఆ మనిషి ఈ వ్యక్తి psychological గా చాలా weak
కింద లెక్కవేస్తాడు. మనిషికి అది ఉపకారం కాదు. అలాంటి
దాన్ని ఎప్పుడూ Encourage చేయకూడదు. ఒకవేళ ఎవరైనా
చెప్పాలి ఇలాంటి పొరపాటు ఇంకెప్పుడూ చేయవద్దని కేకలేయాలి

Priority ◀ Assignment ◀

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

15 October
Tuesday

Day (288-077) 2019

Wk. 42

World White Cane Day (guiding the blind), International Day of Rural Women

మనం కూడా support చేసే లేమనికి చుట్టూ చేరి భజన చేసి, బొట్టుపెట్టిన దీక్ష మీద కుంకుం గట్టిగా పోసి అలాంటి పనులు ఎప్పుడూ చేయకూడదు. ఎందుకంటే that is all Hrudaya దౌర్బల్యం మనస్సు యొక్క weakness తప్పిస్తే మరేమి ఏం కాదు. It is all problems.

→ క్షుద్రం హృదయ దౌర్బల్యం అనుమాటి హృదయ దౌర్బల్యంలో ఉన్నాడు అర్జునుడు. దానికేమో సన్యాసమని, వైరాగ్యమని పేరు పెట్టేసి. (సన్యాసం వైరాగ్యం కూడా దౌర్బల్యం లాగ కనపడుతుంది - It look like that) వైరాగ్యం హృదయం యొక్క బలం కాని దౌర్బల్యం కాదు. they look alike opposites ఎప్పుడూ కూడా they look alike.

కనుక హృదయము Mind యొక్క weaknessని బాగా నిజమైనదని క్షుద్రం అల్పమైనదని దాన్ని నీవు వదిలిపెట్ట వలసినది. ఏమిటి చేయాలి?

→ అంటే "త్యక్త్వోత్తిష్ఠ పరంతప". మరి నేనంటాను ఎవరైనా Depressionలో ఉన్నాము మేము నిర్లిప్తంగా ఉన్నాము అంటే నేనేమంటానంటే రోజు ముందు you walk for an hour Do physical Exercise. physical Exercise చేస్తే Mental stress తగ్గుతుంది. పరిగెత్తి వస్తున్నారనుకోండి, మీరు కూర్చుని ఆలోచిస్తున్నారనుకోండి, కూర్చుని ఆలోచిస్తే ఆ ప్రాణశక్తి, ఆ ఆలోచనల బరువు) కింద కృంగిపోతూ ఉంటుంది. అదే మీరు కూర్చుని ఆలోచించే వ్యక్తి కాకలేచి ఒక మైలు దూరం పరిగెత్తు [illegible] మీరు వ్యక్తి [illegible]నుకోండి, A young man నిరంతరం ఉంటే అలాంటి పని మామూలు చేస్తారనుకోండి, వాడు ఈ సులభంగా పాటుగా one Mile పరిగెత్తి వచ్చాడనుకోండి. ఆ ఆలోచనల భారము అది వచ్చి పక్కల పెట్టి మీకు కనపడను కూడా కనపడదు. ఎందుకంటే మనస్సు ఆలోచించటమంటే సామాన్యం కూడా ఇవ్వకుండా ఆ ప్రాణశక్తి full potential లోకి వచ్చి ప్రాణము బాగా function చేస్తూ ఉంటుంది ప్రాణము వేరే, మనస్సు వేరే. కానీ మనస్సు ముందు కొచ్చి నిండనుకోండి, ఆ ఆలోచనల భారంలో మీరు కృంగిపోతారు Depression లోకి వెళ్ళి పోతారు. అందుకే ఆ స్థితి నుంచి తప్పించుకునే ఉపాయం ఏమిటంటే. Run, walk, do Exercise, ఇవేవీ కాకుంటే రోజు

Assignment

Priority

సూర్య నమస్కారాలు చేయండి, Do something అంతేగాని ఒక మూల కూర్చుని మాత్రం, అలా కూర్చుని, అలా Building చేస్తూనుంటూ, ఆలోచించుకుంటూ కూర్చుంటే అది ఆ మనస్సే చాలా ఇబ్బందులకి గురి అవుతారు. psychological ప

OCTOBER 2019

M	T	W	T	F	S	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	•	•	•

World Food Day; World Spine Day, World Allergy Awareness Day చాలా problems వస్తున్నాయి. అలా తనకు Wk. 42

08:00 తాను మాట్లాడకుండా పోవటం, స్వగతంలో (ఉదా - స్వగతం - తప్పు తనది) (ఆ స్వగతాలు వేరే
కానీ ఇది Depression స్వగతం ఇది. ఇది సర్వాత్మనా తగదు. కనుక ఈ హృదయ
09:00 దౌర్బల్యాన్ని వదిలిపెట్టి, నీవు లేచి నిలబడు - ఉత్తిష్ఠ - పరంతప అని Address
చేస్తున్నాడు. పరాన్ తపతీతి పరంతప: - అంటే శత్రువులను తపింప చేయువాడు
10:00 ఇప్పుడు తాపము అంటే Distress, మానసికమైన దుఃఖానికి తాపము
అని పేరు. Inner heat. మానసికమైన వేడి. అంటే మనసులో దుఃఖాన్ని
11:00 అనుభవిస్తూ ఉండటం. క్షత్రియ వీరుడు తాను మనస్సులో తాపాన్ని అనుభవించ
కూడదు. తన శత్రువుల చేత తాపాన్ని అనుభవింప చేయాలి. అది ~~[illegible]~~ అర్జునుడు
12:00 ధనస్సు పట్టుకొని నిలబడ్డాడురా, ఎలాగ ఈ పాండవ సైన్యాన్ని జయించటం
పెద్ద సమస్య వచ్చి పడింది, ఇక దుర్యోధనుడు తాపాన్ని అనుభవించాలి
Lunch గాని, నీవు తాపాన్ని అనుభవించటం ఏమిటి? కాబట్టి మన శత్రువులు
తాపాన్ని అనుభవించాలి గాని, మనం అనుభవించకూడదు. (తెలుగు తల్లి)
13:00 Eg: ఓ భార్య - భర్త - భర్త నిద్రలేదు - ఉప్పు వల్ల - phone చేసి నిజం చెప్పటం
→ పరంతప: శత్రువులకి తాపాన్ని ఇచ్చేటువంటి సామర్థ్యం కల వాడివి, నువ్వు
14:00 తాపాన్ని నీ నెత్తిమీద వేసుకొని suffer అవుతావు what kind of nonsence
it is అని అభిప్రాయం పరంతప: కనుక ఉత్తిష్ఠ లేచి నిలబడు. ఈ ఉత్తిష్ఠ
15:00 అనే పదం చాలా విలువైన పదం, వేదాంతులకి చాలా ప్రీతి పాత్రమైన
పదం. వేదాంతం అంటే నిరుత్సాహం పేరు వేదాంతం కాదు. నిరుత్సాహం
16:00 పెట్టుకు కూర్చోవటం దాని పేరు వేదాంతం కాదు, వైరాగ్యము కాదు. వేదాంతం
అంటే అది ధీర పురుషుల లక్షణం. ఉల్లాసంగా ఉత్సాహంగా తన
17:00 కర్తవ్యాన్ని రాగ ద్వేషాలకి అతీతంగా, కామనలకి అతీతంగా, భయాలకి అతీతంగా
ఎట్టి భయము లేకుండా తన కర్తవ్యాన్ని ఇష్టంగా నిర్వర్తించటము.
18:00 కర్మ ఫలాన్ని ఈశ్వరునికి సమర్పించేయుటము. అది వేదాంతం. పూర్ణమైన
త్యాగ లక్షణం అది కామనలని, భయాలని త్యాగం చేసిన, విరక్తమైన
Eve. ఫలాపేక్ష లేకుండా ఉత్సాహంగా, మహోత్సాహం తోటి, తన కర్తవ్యాన్ని
తాను చేస్తుండటం అది వేదాంతం. అంతే గాని ఇలా Depressed గా కూర్చుని
ఏమిటీ ఈ సంసారం వదిలేసి వచ్చేయాలి అని నీరసంగా కూర్చోవటం అది
వేదాంతం కాదు. కనుక ఉత్తిష్ఠ. - లేచి నిలబడు. [illegible] అని
ముందే మనవి చేసాను ఈ ఉత్తిష్ఠ అనే పదము
గీతలోకి కఠోపనిషత్ నుంచి వచ్చింది. ఎందుకంటే గీతలో
అనేక అంశములు కఠం నుంచి తీసుకున్నారు. నిజానికి కఠోపనిషత్
లోని శ్లోకాలని As such quote చేసినాడు శ్రీకృష్ణుడు - ఉపనిషత్ సారం
గీత

Priority ◀ Assignment ◀

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

కఠోపనిషత్ లో ఒక వాక్యం ఉంది. "ఉత్తిష్ఠత జాగ్రత, ప్రాప్య వరాన్ నిబోధత, క్షురస్య ధారా నిశితా దురత్యయా, దుర్గం పథస్తత్ కవయో వదంతి" అను ఒక మంత్రం ఉంది. ఆ మంత్రానికి అర్థం ఏమంటే

→ ఓ మానవులారా, ఉత్తిష్ఠత - లేచి నిలబడండి. జాగ్రత - తెలివి తెచ్చుకొనుడు, సావధానులు కండు. ప్రాప్య వరాన్ నిబోధత - వరాన్ అంటే మహాత్ములను, ప్రాప్య - చేరుకొని నిబోధత - తెలుసుకొనుడు. జ్ఞానగమ్ జ్ఞానానికి ఉత్సాహం ఉండాలి గదండి, పాఠానికి వెళ్ళాలంటే ఉత్సాహం ఉండవల్ల. జ్ఞానాన్ని ఆదరంగా మన ఉత్సాహంతోటి సంపాదించాలి. ఈ సంసారం యొక్క బరువు బాధ్యతల క్రింద మునిగిపోతూ, అలా నిరసంగా నిరుత్సాహంగా ఎవళ్ళో దేవతలు వస్తారని, వాళ్ళు మనల్ని ఉద్ధరిస్తారని ఎవరో వస్తారని ఏదో చేస్తారని, ఏవో పూజాఫలాలు మాకు దక్కుతాయని ఏదో పుణ్యం పండుతుందని అలాగ ఆకాశంలోకి చూస్తూ కూర్చోవటం అది చేతకాని తనం, నిర్వీర్యం, క్లైబ్యం. Getup ఉత్తిష్ఠత.

→ వివేకానంద స్వామి అంటుండేవారు "Arrise & Awake - Stop not till you reach the goal". సింహనాదము అంటారు. కాబట్టి అది వేదాంతము యొక్క లక్షణం. వేదాంతము నిరుత్సాహాలని నిర్వీర్యాలని బోధించదు. తరువాత ఇది వేదాంతము అనేది, హిందూ ధర్మము సార్వభౌమ ధర్మము అన్నారు. అంటే సర్వ భూమికల యందు ధర్మాన్ని బోధిస్తుంది. ఇప్పుడు త్యాగము, వైరాగ్యము, సన్యాసము అనే ధర్మాన్ని హిందూ ధర్మమే బోధిస్తుంది. ఈ తత్వ శాస్త్రమే వాటిని బోధిస్తుంది. కాని ఎవరికి బోధించాలో ఆ సందర్భాన్ని బట్టి బోధిస్తుంది whereas మనం thailand అలాంటి కొన్ని దేశాలలో, combodia మొదలైన దేశాలలో బుద్ధిజం ఉంది. అది ఎలాంటిదంటే. They preach this monastery life for all. పురుషులు, స్త్రీలు అందరూ కూడా Monastery life ఉండాలి అంటే ఏమిటి మనం సన్యాసం తీసుకొని ఇల్లు వాకిలి వదిలి పెట్టి Monastery లో ఉంటేనే మనకు మోక్షం లేకపోతే మోక్షం లేదు అంటే ఏమిటి, సన్యాసి - Monk కి తప్పితే ఇంకెవళ్ళకీ మోక్ష ప్రాప్తి లేదు. అప్పుడు అందరూ Monkలు అయిపోవాలి. మోక్షం కావాలంటే Monk అయిపోవలసిందే. మనం ఉన్నచోట ఉండి మోక్షాన్ని పొందలేరు.

Assignment Priority

దాన్ని సార్వభౌమ ధర్మం అని అనరు. హిందూ ధర్మం ఏమిటంటే బ్రహ్మచారి, బ్రహ్మచారిగా ఉంటూ తన విధానాన్ని సాధించవచ్చు. గృహస్థు, గృహస్థుగా ఉంటూ తను ఉన్న స్థానంలో ఉంటూ తను చేస్తున్న పనిని, (కర్మ అంటే మంచిపని, ధర్మబద్ధమైన

OCTOBER 2019

M	T	W	T	F	S	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	•	•	•

- కర్మ) తను చేస్తున్న మంచి కర్మలే చేసుకుంటూ, తను ఉన్న స్థానంలోనే
08:00 తను ఉంటూ. తను ఉన్న stage of life జీవితంలో ఏ అవస్థలో ఉన్నాడో
గృహస్థ what ever, ఏ అవస్థలో ఉన్నాడో అదే అవస్థలో కొనసాగుతూ
09:00 లక్ష్యాన్ని సాధించవచ్చు. అంచేతనే హిందూ ధర్మము ఇది సార్వ భౌమ
ధర్మము. ఇప్పుడు అందరూ Vegitarians గా ఉండాలి అని మనం అనుకుంటోంటే
10:00 ఎవళ్ళు ఉండరు. సాధకుడు Vegitarian food తీసుకోవాలి అని చెప్తున్నారంటే
వేదం అలా చెప్పదు. దేశంలో ఉన్నవాళ్ళు అందరూ vegitarian గా ఉండాలి
11:00 వేదం చెప్పదు. నీకు నువ్వు సాధకుడివి ఐ. పదార్థాల్ని అన్వయము చేయి.
ధర్మాన్ని అనుష్ఠించు. దానికి మొట్ట మొదట Non-Veg food మానమని
12:00 నిర్ణయం అని అలాగ సాధకులకి బోధిస్తారు అంతేగాని A to Z అందరికి
ఒకే మంత్రం అని అలా బోధించరు. దానివలన ఏమవుతుంది సాధకులైన
Lunch వాళ్ళు ఈ మార్గంలోకి వస్తారు. సాధకులు కానివాళ్ళు slow గా, they will grow
slowly in their time they will grow. అది ఒక పద్ధతి. హిందూ
13:00 ధర్మం లో మీకు ఒ లక్షణం కనపడుతుంది అందుకే మన హిందువులలో
Vegitarians, Non-Vegitariens ఇద్దరూ ఉంటారు. Where as బౌద్ధ ధర్మంలో
14:00 అందరూ vegitarian food ఏ తినాలి అని నియమం మన ఉంటుంది కానీ
బౌద్ధులు అందరూ Non-Vegitariens. చైనా జపాన్లలో చూడు. What is this
15:00 బౌద్ధ ధర్మానికి మూలసూత్రం ఏమిటంటే? అహింస. What do you see
ఏమిటంటారు ఈ Contradiction. హిందూ ధర్మంలో అందరూ ఉన్నారు
16:00 బౌద్ధంలో అసలు Veg ఎవరూ కనబడరు. ఎందుకిలా మనస్ఫూర్తిగా చూడండి
→ ఎందుకంటే ధర్మం అనేది సార్వ భౌమ ధర్మంగా ఉండాలి కాబట్టి శ్రీకృష్ణుడు
17:00 సన్యాసాన్ని బోధిస్తాడు, త్యాగాన్ని బోధిస్తాడు, కర్మయోగాన్ని కూడా బోధిస్తాడు
లేచి నిలబడి ఉత్సాహంగా నీ కర్తవ్యాన్ని నువ్వు చెయ్యి అని బోధిస్తాడు
18:00 త్యాగాన్ని కూడా బోధిస్తాడు కాబట్టి ఏయే స్థితులలో ఉన్నవాళ్ళకి అయినా
ధర్మము.

Eve. → ఏక కాలంలో ఒకే పురుషుడు ఇటు కర్మని, అటు త్యాగాన్ని
చేయటం కుదరదు. అంచేత ఏమంటంటే మీరు కర్మని చేసేటప్పుడు త్యాగాన్ని
పక్కన పెట్టి కర్మని ఉత్సాహంగా చేయండి. త్యాగం దగ్గరికి వెళ్ళేటప్పటికి
ఇంక కర్మ జోలికి వెళ్ళకుండా త్యాగం చేయండి అని మనం చూస్తాం ఈ
విధంగా అంతా కూడాను కాబట్టి సార్వ భౌమ ధర్మము.
అన్ని భూమికలకి ఉన్న ధర్మము. పిల్లలకి పెద్దలకి ఒకే ధర్మం
చెప్పకూడదు గదా. ఉదాహరణకి ఉపవాసం. కాబట్టి అది భూమికలలో
అన్ని స్థాయిలలో కూడా వ్యక్తి వికాసానికి అనుగుణంగా బోధించేటు
వంటిది ధర్మము.

Priority ◀ Assignment ◀

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

Wk. 42 4వ శ్లోకం :-
అర్జున ఉవాచ। కథం భీష్మ మహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన। 08:00
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హా వరిసూదన ॥ 4 ॥

09:00

→ "అర్జునుడిట్లు పలికెను - ఓ శ్రీకృష్ణా! నేను యుద్ధములో భీష్ముని
ద్రోణుని యెదురెదురుగ బాణములతో కొట్టి ఎట్లు యుద్ధము చేయగల్గుదును! 10:00
(చేయలేను) శత్రువులను మట్టుబెట్టిన ఓ శ్రీకృష్ణా! వారిద్దరూ
పూజనీయులు (శత్రువులు కాదు)" 11:00

→ సంఖ్యే - ఈ సంఖ్యే అనే శబ్దము లేదు ఇది విచిత్రమైన శబ్దము. స్త్రీ 12:00
లింగంలో అయితే సంఖ్యా అంటే Number, అంకెలు. అనే అర్థం వస్తుంది.
పుంలింగంలో అయితే సంఖ్యః అంటే యుద్ధము అని అర్థము. So సంఖ్యే Lunch
యుద్ధము నందు, So నేను అహం - నేను యుద్ధములో యోత్స్యామి అనలేదు
లేదు అర్జునుడు ప్రతియోత్స్యామి అన్నాడు. యోత్స్యామి అంటే యుద్ధం 13:00
చేయగలను. అంటే తనంతట తానుగా యుద్ధం ఆరంభించే ప్రసక్తి లేదు. So
ఆ సమస్య కాదు. ఇక్కడ సమస్య ఏమిటంటే ప్రతియోత్స్యామి. అంటే 14:00
కౌరవులు యుద్ధం ప్రారంభిస్తే నేను తిరిగి వాళ్ళకి జవాబు ఇవ్వాలి.
→ Eg: Pakisthan యుద్ధం ప్రారంభం చేస్తుంది దానికి మనం Replay ఇవ్వాలా 15:00
వద్దా? So మీకు గుర్తుందో లేదో యాహ్యాఖాన్ యుద్ధం ఆరంభించినప్పుడు
అర్ధరాత్రిలో civilian, Milletary అని లేకుండా కురిపించి Bombs వేశారు - అప్పుడు 16:00
ఇందిరా గాంధీగారు కలకత్తాలో ఉన్నారు. ఆవిడకి సమాచారం రాగానే. She came back
to the capital, called meeting with 17:00
Army people & she accepted the challenge. అప్పుడు యుద్ధం
ఆరంభం. So యోత్స్యామి కాదు ప్రతియోత్స్యామి. తిరిగి జవాబు ఇవ్వటం 18:00
అవసరమా కాదా? అవసరమే. యాహ్యాఖాన్ పాపం పెద్దవాడు, 60-70 years
ఉన్నవాడు, ఆయుష్షులో ఓడిపోతే ఇల్లువాళ్ళందరూ ఏమి అనుకుంటారు, అని అలా Eve.
ఈ రకమైన కరుణ ఏమన్నా అర్థం ఉందా దానికి? ఇలా ఉంటుందా Argument
ఎక్కడైనా, Argument ఎలా ఉంటుందంటే యుద్ధం ఆరంభించింది వాడు
కనుక దానికి Replay ఇవ్వవలసిన బాధ్యత మన మీద ఉన్నది. నాయకుడు
Assignment అన్నవాడు అలా ఉండాలి. Priority లేకపోతే వాడు కూడ నాయకత్వానికి
పనికి రాడు.
→ So ఇపుడు భీష్ముడు, ద్రోణుడు ఇక్కడ సమస్య. యుద్ధంలో
భీష్మునితోటి, ద్రోణుడితోటి నేను యుద్ధం ఎలాగ చేయగలను,

20 Sunday • World Osteoporosis Day, World Statistics Day

OCTOBER 2019

M	T	W	T	F	S	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	•	•	•

2019 Day (294-071)

October 21 Monday

Wk 43

- Police Commemoration Day, World Iodine Shortage Day అని అడగట్టేరు అర్జును. నేను ఎలాగ ప్రతియుద్ధం
08:00 చేయగలను? అంటే వాళ్ళు బాణాలు వేస్తేనా కూడా తిరిగి నేను బాణాలు ఎలా
వేస్తాను. వాళ్ళు యుద్ధం మొదలుపెట్టినా నేను Replay ఎలా ఇవ్వగలుగుతాను?
09:00 యుద్ధరంగంలో. ఎందుకో తెలుసునా? పూజార్హా → వాళ్ళు పూజింపబడదగిన వాళ్ళు
ఎందుచేత పూజింపదగిన వారు అంటే పెద్దవారు, వయస్సులో. మన సంస్కృతిలో
10:00 జ్ఞానానికి ప్రాధాన్యత ఎలాగో ఇస్తాం. But at the same time వయస్సుకి
కూడా ప్రాధాన్యం ఇస్తాం.
11:00 → వయస్సులో పెద్దవాళ్ళు, వాళ్ళతో మనం ఏం చెప్పాలంటారు? నాకైతే తాతగారి తొడపై
ఒక కూర్చోవచ్చు ఆయన పక్కనే ఉంటే అంతే పనే చేయవచ్చు. కానీ భీష్ముడు
12:00 కేవలం తను యుద్ధం చేయటమే కాదు, దుర్యోధనునికి కొమ్ము కాస్తున్నాడు
that is the problem అధర్మం పక్షాన నిలబడి అధర్మాన్ని పోషిస్తున్నాడు.
Lunch అటువంటప్పుడు మనం అధర్మం మీద Attack చేస్తూ ఉన్నప్పుడు
ఒక వ్యక్తిగతమైన Attack క్రింద ఏమీ లేదు వాస్తవం ఇది. కానీ మరి
13:00 అర్జునుడు ఒక రకమైన నిరుత్సాహంలో ఉన్నప్పుడు అలాగే మాట్లాడతాడు
ఆ నిరుత్సాహం అటువంటి మాటల్ని మాట్లాడింప చేస్తుంది.
14:00 సం ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదనా! సం పూజార్హులైన
ఆ భీష్ముడు, ద్రోణుడిమీద నేను బాణాలు ఎలా వేస్తాను? అని అంటున్నాడు
15:00 అంటే అభిప్రాయం ఏమిటంటే ఓ రకంగా భీష్ముణ్ణి ద్రోణుణ్ణి తప్ప తీసి పక్కన
పెడితే మిగతా వాళ్ళందరికీ ఏదో రకంగా బాణాలేసి కొట్టడానికి తయారవుతాడు గానీ
16:00 కేవలం భీష్ముడు ద్రోణుడు దగ్గరే ఇబ్బంది.
→ ఎప్పుడూ కూడా అలాంటి వ్యక్తిగతమైన నిర్ణయాలు తీసుకోకూడదు. సమాజ
17:00 శ్రేయస్సు గురించి ఆలోచించాలి మొత్తం సమాజం శ్రేయస్సు చూసుకోవాలి
గాని వ్యక్తిగతంగా ఫలానా వ్యక్తి మంచివాడు గనక, వాడు శత్రుపక్షంలో
18:00 ఉన్నాడు గనుక మనం ఉపేక్ష చేసినట్లయితే, ఆ వ్యక్తి మంచివాడైనా మనం ఆ
శత్రువుని దెబ్బతీసే సమయంలో ఇంత నిరుత్సాహంలో ఉన్నట్లయితే ఆ
Eve. వ్యక్తి Involve కాకపోవచ్చు overall శత్రువు ఉంటాడు గదా, వాడొచ్చి
ఇటువైపున్న సమాజానికంతటికీ కూడా హాని కలిగిస్తాడు. అంటే సమస్యలొస్తాయి
→ ఇటువంటి చాలా simplestic looking Argument it is వాళ్ళు పెద్దవాళ్ళు
నమస్కరించ దగిన వాళ్ళు వాళ్ళమీద బాణం ఎలా వేస్తాము? అనే Very
simplestic looking Argument చాలా sound ఉన్న
Argument అనిపిస్తుంది. లోతుల్లోకి వెళ్ళనంతవరకు. లోతుల్లోకి
వెళ్ళినట్లయితే భీష్ముడు, ద్రోణుడు చేస్తున్న పని అంత మంచిపని
తెలిసిన పని కానేకాదు. నిజానికి. వాళ్ళలా అలా యుద్ధరంగంలో

Priority

Assignment

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

Wk. 43 వచ్చి నిలపడటం ఎవ్వరి కూడా వాళ్ళకే అసలు శోభనే ఇవ్వదు
కాబట్టి ఇక ఆ stage వచ్చిన తరువాత వెనుకాడటం లేదు. 08:00
దెబ్బలాడటం అవసరం.
→Anyway. ఇక్కడ రెండు సంబోధనలు ఉన్నాయి, మధుసూధనా, 09:00
అరిసూధనా, మధుసూధనా అంటే ఇంతకు ముందు చెప్పాను నేను. మధు అనే
రాక్షసుణ్ణి సంహరించిన వాడు!! అరిసూదన, అరి అంటే శత్రువు, సూదన 10:00
అంటే చంపటం ఓ అరిసూధనా, అంటే ఇక్కడ అభిప్రాయం ఏమిటంటే
హే కృష్ణా నీవేమో శత్రువులను చంపావు. మధు అనే రాక్షసుణ్ణి చంపావు 11:00
అంతే గానీ ఓ పెద్ద వయస్సులో ఉన్న ముత్తాతనో, లేకపోతే గురువుగార్నో
నువ్వు చంపలేదు. కాబట్టి అటువంటి స్థితే నాకు, ఎవరైనా అయితే 12:00
ఎదురుగా ఉన్నవాడు శత్రువో, రాక్షసుడో అయినట్లయితే ఏదో నేను కూడా,
యుద్ధం చేసి చంపి ఉండేవాణ్ణేమో. కానీ ఇప్పుడు నా ప్రారబ్ధం ఏమిటంటే Lunch
నా ఎదురుగుండా ఉన్నవాళ్ళు రాక్షసులు కాదు శత్రువులు కాదు కేవలం పూజింప
తగినట్టి భీష్ముడు ద్రోణుడు ఎదురుగుండా ఉన్నారు. కనుక, నువ్వు 13:00
చేసిన యుద్ధం అంత simple గా లేదు యుద్ధ పరిస్థితి, ఇది కొంచెం
ధర్మాధర్మముల వ్యవస్థ ఇబ్బందికరంగా ఉంది అంటున్నాడు ప్రతియుద్ధం 14:00
ఎలా చేస్తాను?. అంటే అర్థం నన్ను నేను Defend చేసుకోవటం కూడా
అవసరం అన్నట్టు మాట్లాడుతున్నాడు. అంతకుముందు అన్నాడు కూడా 15:00
నేను ఏమీ చేయకుండా ఇలాగ కూర్చుంటాను, ఉంటాను, ఆ దుర్యోధనాదులు
వచ్చి నామీద బాణాలు, శస్త్రాలు అవి వేసి చంపేస్తారు, అయినా కూడా 16:00
నాకేమీ ఫరవా లేదు. అని అన్నాడు కూడా. ఆ రకమైన దృష్టికోణము
సరైన దృష్టికోణం కాదు. 17:00
→అంత emotional గా ఉండకూడదు. Emotional అయితే కాదు Sentimental
అంటారు sentimentality. మన జీవితం లో sentimentality కి చాలా 18:00
Importence ఇస్తారు. సమాజం లో ఉంది. నేను అనే విషయం లో అలా
వ్యక్తిగతంగా. Eg:- మరణం అనే topic ఉందనుకోండి దాని మీద సమాజం Eve.
లో ఉన్న అభిప్రాయాలు చాలా Highly sentimental & there is no
basis, logic & reasoning. They are purely sentimental
thinking అని నాకు అనిపిస్తూ ఉంటుంది. ఈ sentimentality
Assignment ఒక్కొక్కప్పుడు కొంచెం వెర్రితలలు Priority కూడా వేస్తూ ఉంటుంది
Eg:- ఎవరైనా పెద్ద నాయకుడు పోతే - ఆ నాయకుడికి సంబంధించిన
వాళ్ళందరూ Road మీదకొచ్చి traffic ఆపేసి ~~R~~ Road
మధ్యలో కూర్చుని సంతాప సభ చేసి, ఆ సంతాప సభలో

OCTOBER 2019

M	T	W	T	F	S	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	•	•	•

- పార్టీనాయకుడి తను రాసిన తాను విలువున్నవాళ్ళని మెత్తేసి, ఇలాంటివన్నీ
08:00 ఇది Rowdyism it is it is not devotion to the leader & the sentiment కి ఇంపార్టెంటు ముందుకు తీసుకెళ్ళి ఇదిగో ఈ వర్గం వాళ్ళు మనకి
09:00 శత్రువులు కాబట్టి ఆ వర్గం వాళ్ళ మీద Attack లు చేసేస్ what is all this ఇలాంటి నాయకుడి మీద ప్రేమ ఏది! లా ఉండకూడదు.

10:00 → Eg:- ఒక పెద్ద మహాత్ముని భక్తులు - పెద్దవయసు - తరువాత మా పరిస్థితి. నేను ముందు ప్రశంసించి - తరువాత - భగవద్గీతలో దేహం మరణిస్తుంది, ఆత్మ కాదు etc

11:00 → తరువాత మా ఇల్లు తరువాత కలిసినప్పుడు అందరూ బాగానే ఉన్నారు. నేను ఇక్కడ ఆగాను అధ్యయనం చేసినట్టున్నారా సత్సంగం... బాగుందిట్టుందని అనుకుంటాను

12:00 → ఆ మహాత్ముని స్మృతికి మీరు ఇవ్వగల న్యాయం చేకూర్చాలంటే ఆయన చెప్పిన బోధలని మనం జీవితంలో ఆచరించటం, దాన్ని నలుగురికీ బోధించటం ద్వారా మీరు
Lunch ఆయన స్మృతికి నిజ న్యాయం చేకూర్చిన వారు అవుతారు.

→ కాబట్టి Pure sentimentality, Emotion is ok. love & compassion
13:00 which is ok But that should not come down to the pure level of sentimentality. ఇక్కడ అర్జునుని మాట ఎలాగ ఉంది.
14:00 ఇక్కడ ఒకవైపు రంగంలో ఉన్నామంటే, ఇక్కడ ఒకవైపు రంగంలో By choice (or) By force of circumstances one jentleman is on the otherside
15:00 what to do: should you fight (or) not ? Eg:- Ram Jatmalani - Vajapai

→ 5వ శ్లోకం :-

16:00

"గురూనహత్వా హి మహానుభావాన్ శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే ।
17:00 హత్వార్థకామాంస్తు గురూనిహైవ భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ ॥5॥

18:00 → "ఏలయనగా, గొప్ప ప్రభావశాలురైన గురువులను హింసించకుండా, దానికి బదులుగా ఈ లోకమునందు బిచ్చమెత్తుకొని జీవించినను (బతుకుట) మేలు.
Eve. కాని గురువులను హింసించి, ఈ లోకమునందు అనుభవించు సంపదలు, కామములు, రక్తముతో తడిసినవి మాత్రమే."

→ ఇది sentimentality. దాన్ని కొనసాగిస్తూ, నారాయణయ్య, ఆయన అంటాడు, గురూన్, గురు శబ్దానికి రెండు అర్థాలు 1) విద్య నేర్పిన ఆచార్యుడు 2) తండ్రి రెండు అర్థాలు ఉన్నాయి. పెద్దవాడు అని కూడా అర్థం ఉంది గురు శబ్దానికి ఇప్పుడు ఈ అర్థాలు గుదిగుచ్చి, ఇక్కడ. అతిముఖ్యమైనటువంటి ఈ పెద్దలని

Priority ◀ Assignment ◀

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

చంపటం కంటే చంపకుండా ఉండటం - నరహత్య
హన్ న ధాతువుకి చంపటం అని అర్థం ఉంది, కొట్టటం అనికూడా అర్థం 08:00
ఉంది. కాబట్టి మీరు రెండు అర్థాలు చెప్పవచ్చు. వాళ్ళ మీద బాణం వేసి కొట్ట-
కుండా, వాళ్ళని సంహరించకుండా, రెండు అర్థాలు కూడా కుదురుతాయి. 09:00
సో వాళ్ళని చంపకుండా, వాళ్ళని చంపకుండా ఉండాలంటే ఏం చేయాలి.
యుద్ధం చేయటం మానేయాలి. యుద్ధం చేయటం మానేయాలంటే 10:00
ఏం చేయాలి? యుద్ధరంగం నుంచి వెనుకకు వెళ్ళిపోవాలి. Already యుద్ధరంగానికి
వచ్చేశాడు కదా. ఎక్కడికి వెళతాడు మరి? Very Intresting 11:00
situation. He can not go back home & relax. That he
can not do. ఎందుకంటే తన క్షత్రియ ధర్మాన్ని ఎవళ్ళూ దాన్ని 12:00
మెచ్చరు. ఇంక option ఏం మిగిలింది? సన్యాసము. సన్యాసము
is a very good option. Eg:- Finance company after diposits - Lunch
everything vent wrong - He left the contry - Australia
→ So you have to run away. He can not remain at home 13:00
he has to run away ఎక్కడికి పారిపోతాడు. అప్పుడు ఎక్కడికి
పారిపోతాడు? అర్జునుడికి ఇంక మిగిలిన option ఇప్పుడే, clear cut 14:00
option ఏమిటంటే ప్రవ్రజ్య is the best option. ప్రవ్రజ్య వెళ్ళిపోవు
సన్యాసం తీసుకుంటే - అర్జునుడికి ఈ option బాగా నచ్చింది. ఏమిటంటే 15:00
ఈ ప్రాణుల నుంచి ఈ బంధువుల నుంచి వెళ్ళిపోవచ్చు. అయితే
మరి భోజనం ఎలా? భైక్ష్యం ఉంటుంది. భిక్షాటన చేసుకోవచ్చు. 16:00
- భైక్ష్యమపీహ లోకే. ఎంతకాలం బతకాలి, 20 - 30 years బతికితే
ఈ బతికినంత కాలం భిక్షాటన చేసుకోవచ్చు ఏదో అరణ్యంలో 17:00
ఊళ్లో నిలబడితే వాళ్ళు భిక్ష ఇస్తారు ఆ భిక్ష తిని ఏదో మాల తిప్పుకుంటూ
కాలక్షేపం చేయవచ్చు ఈ పెద్దల మీద బాణాలు వేసి వాళ్ళను కొట్టటం 18:00
సంహరించటం కంటే అది మంచి పని.
→ సో మహానుభావాన్ గురూన్ న హత్వా! మహానుభావులైనట్టి, గొప్ప Eve.
ప్రభావశాలురు (అనుభావము అంటే ప్రభావము - అంటే చాలా గొప్ప మహిమ
గలవారు) ప్రభావం గలవారు. ఎంతో విద్వాంసులు. ఇటువంటి
మహానుభావులైన అయిన పెద్దలకి బాణం వేసి కొట్టి లేదా

Assignment చంపటం, కంటే - శ్రేయః - Priority ఈ లోకంలో (బతికి ఉన్నంత
కాలం ఇహలోకే ఈ లోకమునందు "భైక్ష్యమపి భోక్తుం శ్రేయః"
భిక్షాటన చేసి యాచించిన ఆహారానికి భైక్ష్యం అని అంటారు.

OCTOBER 2019

M	T	W	T	F	S	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	•	•	•

• భిక్ష చేసుకొని ఆ వచ్చిన ఆహారాన్ని భుజించటం. అదే శ్రేయస్సు,
08:00 అదే మంచిది. అదే నాకు క్షేమము. అదే నాకు మోక్షాన్నిస్తుంది లేకపోతే
పరలోకాన్ని=స్వర్గాన్ని ఇస్తుంది. శ్రేయస్ అంటే అర్థం అది అని అంటారు.
09:00 → అయితే దానికి అలాకాకుండా ఇక్కడ నిలబడి యుద్ధం చేసినట్లయితే
ఏం చేసినట్లవుతుంది? "హత్వా" అవుతుంది వాళ్ళమీద బాణాలు వేయాలి
10:00 వాళ్ళని కొట్టాలి. సరే ఇంత యుద్ధం ఇలా కొనసాగితే వాళ్ళు నన్నైనా
చంపాలి, నేను వాళ్ళనైనా చంపాలి. చంపటం అనేది Ultimate.
11:00 Before that వాళ్ళమీద ఎన్నెన్నో బాణాలు వేసి కొట్టాల్సి ఉంటుంది సరే
నేను చంపితే చంపటం "కాదనా" "హత్వా గురూన్" గురువులను కొట్టి
12:00 భుంజీయ భోగాన్ ఇహైవ" - suppose నేను నెగ్గాననుకోండి గురువులందరినీ
సంహరించి నేను నెగ్గితే నాకు భోగాలు లభిస్తాయి. ఇహైవ ఈ రాజ్యంలోనే
Lunch భోగాన్ భుంజీయ రాజ్య భోగములను భుజిస్తాను, అనుభవిస్తాను. ఎటువంటి
భోగాలు! "రుధిర ప్రదిగ్ధాన్". అంటే రక్తముతో తడిసిన భోగాలు. రక్తముతో
13:00 తడిసిన అంటే - It is meta phorical అంటే ఆ రక్తం వచ్చి ఇక్కడ
తడుస్తుందని కాదు. అంటే వాళ్ళను చంపి తీసుకొచ్చిన భోగములు.
14:00 కాబట్టి ఈ భోగం లభించటానికి మనం వాళ్ళని చంపుట అనేది
ఉంది. కాబట్టి దాన్ని రక్తసిక్తమైన భోగము - రక్తముతో తడిసిన
15:00 ధనము. అలా వచ్చిన ధనాన్ని - భోగములను నేను భుజించాలి ఇక్కడుంటే
అయితే ఆ వాక్యం మీరు గమనించండి 2nd Half "హత్వా గురూన్
16:00 - గురువులను సంహరించి" "ఇహైవ - ఇక్కడనే ఉండి" "భోగాన్ భుంజీయ -
భోగములను నేను అనుభవిస్తాను" ఎటువంటి భోగాలు "రుధిరప్రదిగ్ధాన్ -
17:00 రక్తసిక్తమైన భోగములు" ఇప్పుడు ఇంకొక పదం మిగిలిపోయింది
ఆ మొత్తం Half లో. "అర్థకామాన్" అనే పదం. ఇప్పుడు ఈ అర్థకామాన్
18:00 అనేది అది ద్వితీయా బహువచనం. ద్వితీయా విభక్తి 2nd case plural
so అది దేనికి Adjective అవుతుంది? 2nd plase plural ఉన్నదానికి
Eve. Adjective అవుతుంది అది Sanskrit వ్యాకరణం యొక్క లక్షణం. కాబట్టి
2nd case plural adjectives రెండు ఉన్నాయి ఇక్కడ. 1) గురూన్
2) భోగాన్. కాబట్టి ఈ అర్థకామాన్ అయితే గురూన్ అన్నదానికి విశేషణం
అవ్వాలి లేకపోతే భోగాన్ అన్నదానికి విశేషణం అవ్వాలి. భోగానికి విశేషణం
చెప్తే, ఏమని అర్థం చెప్తారు? భోగముల వెనుక ఏముంటుంది
కామన ఉంటుంది, ధనం ఉంటుంది. అంటే అర్థకామములను
కలిగి ఉన్న భోగములను. అంటే అభిప్రాయం ఏమిటి?
ఈ యుద్ధం నేను నెగ్గినట్లయితే చాలా సంపదలు వస్తాయి

NOVEMBER 2019

S	M	T	W	T	F	S
•	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

Priority ◀ Assignment ◀

Wk. 43 World Obesity Day

ఆ సంపదలతో మనసులో కామనలు, కోరికలు పెట్టుకోవచ్చు ఆ కోరికల వల్ల భోగాలు లభిస్తాయి, ఆ భోగాలని నేను అనుభవిస్తాను అని అలా అర్థకాములకి భోగానికి, అర్థకామ పూర్వకములయిన భోగములను సం. ఆ భోగాలని నేను అనుభవిస్తాను. అని అర్థం చెప్పవచ్చు,

→ Suppose భోగానికి విశ్లేషణం చేయకుండా గురువుకి విశేషణం చేసారనుకోండి, అప్పుడు ఏమని అర్థం చెప్పాలి? అర్థమును కోరే గురువులను. అర్థమంటే సంపద, ధనము. ధనమును కోరే గురువులను చంపి అని అర్థం చెప్పాలి. ఈ రెండు అర్థాలలో ఏది సమంజసమైన అర్థము?? అని ఒక మీమాంస.

→ పక్కనే ఉన్న గురువుని వదిలేసి అక్కడిదాకా వెళ్లడం ఎందుకు? ఆ దూరాన్వయం కూడా అక్కర్లేదు. భోగానికి. పక్కనే ఉన్న గురు శబ్దానికి అన్వయం చేసినప్పుడు వీళ్ళు గురువులే, పెద్దవాళ్ళే, కానీ అర్థకాములు పైగా అని కూడా చాలా స్పష్టంగా తెలుస్తుంది. గురువులు అయితే అయ్యారు కానీ, వీళ్ళకి ధనమే ముఖ్యము. అర్థమునే కోరువారలు. అటువంటి గురువులను అని ఆవిధంగా ఆ పదానికి విశేషణం చెప్పవచ్చు

→ ఎందుకంటే భీష్ముడు, ద్రోణుడు ఆ యుద్ధరంగంలో నిలబడ్డారంటే దానికి కారణం ఏమంటే వాళ్ళు దుర్యోధనుని ఉప్పు తినటం మూలాననే అక్కడికి వచ్చి నిలబడ్డారు. మామూలుగా అప్పుడు రాజ్యాన్ని అంతనీ కూడా ధృతరాష్ట్రుడు పాలించేవాడు. యువరాజుగా ఎవరు — ధర్మరాజు ఉండేవాడు. ఎందుకంటే ధర్మరాజు పెద్దవాడు పాండు మహారాజు యొక్క కుమారుడు..... మహాభారతం - ...

27 Sunday ● World Day for Audiovisual Heritage

భీష్ముడు, ద్రోణుడు, కృపాచార్యుడు వీళ్ళందరికీ Pampu చేయటం.... డబ్బు - మనిషి what is the relationship. డబ్బుకి మనిషి దాసుడుగా ఉండాలా, మనిషికి డబ్బు ఎప్పుడూ దాసుడిగా ఉండదు. హే మహారాజా ఇది ఒక లోక సత్యం మేము అర్థము చేత కొనివేయబడినాము.

Eg:- ఒక గూండా ఉంటాడు. లోకంలో అందరూ వీడు గూండా, వీడు Parliament కి రాకూడదు అని నీతి వాక్యాలు చెప్తుంటారు. ఆ గూండా గారు ఆయన బస్తీలో 10 మందికి Government land ని కబ్జా చేసి

Assignment ఆ land ని చౌక ధరలో Priority 10 మందికి ఇస్తాడు ఇప్పుడు వాళ్ళు ఎవరికి ఓటేస్తారు.? ఆ ~~గ~~ గూండా గారికే వేస్తారు. ఇప్పుడు భీష్ముడి, ద్రోణాచార్యుడి పని అలా అయింది వీళ్ళ సంపదకి అమ్ముడు పోయినవారు సందేహం లేదు. Yet (దు) గురువులు. పెద్దవాళ్ళు

OCTOBER 2019

M	T	W	T	F	S	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	•	•	•